కవిత్వం

# ములాఖాత్

హైద్రాబాద్ కవుల వేదిక



డా. అందెశ్రీ

# కాలం

కాలం కరవాలం
కాకున్నదేది ఆహారం
చలనం సంచారం
చేరాలిరా జీవన తీరం

కలల కడలి అలలా
ఇలపై కరిగే గండశిలలా
దిక్కుల నొక్కటి చేయాల
దిగ్దిగంతాలు తల ఒగ్గేలా
అమ్మ కడుపునా ఉమ్మనీరులో
యోగిలాగ తేలాడితివి
నేల మీద పడినంతలోనె
కలిమాయ ఆకలికి చిక్కితివీ

దారిన నడువూ దైవం నీవే
దారితప్పితే దయ్యం నీవే
దాచిన దాగని సత్యమిదీ
దమ్మం శరణం గచ్ఛామి

లోకాన్ని నిర్మాణం చేసిన
చేతులకు చిరునామాలుండవు
ఆ లోకులపై బడి బతికే వారలకే

కాంచనపల్లి

# రేపటి స్వప్నానివి

భూమి గుండెలో కుళ్ళిపోతుందనుకున్న విత్తు
మొలకై ఆకాశాన్ని చూస్తోంది.
ఖండించబడ్డ శిరస్సులోని
ప్రాణ పక్షులకు తెలంగాణ
రెక్కలై మొలుస్తున్నది.
అమరవీరులు బతుకమ్మల శిరస్సుల మీద
దీపాలై వెలుగుతున్నారు
గమనిస్తున్నావా... కాళన్నా...

వీరులు నెత్తి మీద బోనాలతో
చేతిలో విచ్చుకత్తులతో
పండుగై కదిలారు
ఇంకొందరు బతుకమ్మ కోసం
పూవులేరుతున్నారు
ఎన్నో రంగుల జ్ఞాపకాల
చీర కట్టిన భాగ్యనగరి
ఏదో అనుమానంతో చూస్తున్నది
దాశరథీ... తెలంగాణ ఉద్యమ రథీ
భుజం తడుతున్నావా?
దురాశల గుడ్లగూబలు
యు.టి. కలవరింతలో కూరుకుపోయాయి

కాసుల లింగారెడ్డి

## ఒకే నాణెం - రెండు ముఖాలు

1
దుఃఖంలో తడిసి
చీకి చిల్లులువడ్డ ఆత్మను
గొంతు దిగుతున్న మత్తుతో కుట్టుకుంటున్నా

ఇవ్వాళ్ళ
మనిషిగా పుట్టినందుకు సిగ్గిల్లి
నత్తనై నాలోకి నేను ముడుచుకుంటున్నా

2
అదాట్న కురిసిన రాళ్ళ వానకు
రాలిపడ్డ మామిడి పిందెల్లా తలకాయలు

హెచ్చరికలు లేకుండా పెచ్చరిల్లిన
తుఫానుకు విరిగిపడ్డ చెట్టుకొమ్మల్లా కాళ్ళు చేతులు

వేసవి నడెండలో
ఆకతాయి పోరల ఆటలో దొర్లుతున్న గుండె గోళికాయలు

నీరింకి
ఎడారౌతున్న నా నేలమీద
ఈ నెత్తుటి వాగుల్ని పారిస్తున్నదెవ్వడు?

తోటమళ్ళ వెంకటి

# మహారాజు

బక్క చిక్కిన మహారాజా
బరువు బ్రతుకును ఎన్నాళ్ళు మోస్తవ్?
బ్రతుకు ఆశతో మొహం వాచిపోయి
అసలు వన్నెలు ఎరిగినప్పటికి
ఏరువాక సాగకపోయె
ఎట్టి బ్రతుకైపోయె- ఆశలన్ని అడుగంటిపోయె
యింకిపోయిన మా ఊరు చెఱువలే
ఆరుగాలం అష్టకష్టమే
చలికి వనుకుతూ చినుక్కు తడుస్తూ
వనికి పోయిన చిగురుటాకువి
చెమట చుక్కల కాలవల్లో
తడిసి ఆరిన తనువు నీది
కంటిపాపలు మినుకు మినుకు నక్షత్రాల్లా
మళ్ళ కోతలు రంపెకోతలయి
రుధిర ధారలు ఆవాహం
నీ రహదారి వెంటే రమ్యమని
కడుపు వీపు ఒక్కటైన
ఎండుటాకులా ఎండిపోతివి

ఎండిపోయిన పండిపోయిన
కందిపోయిన కరిగిపోయిన

పరమాత్మ

# కంగాలోడు

అమ్మను దూషించినందుకు
వాడికి తగిన శాస్తే జరిగింది
బతుకమ్మను బాధించినందుకు
వాడికి తగిన గుణపాఠమే మిగిలింది
మాటకు ప్రాణం సత్యమనీ
ఎన్నటికీ నమ్మని కొండముచ్చు
బాటకు న్యాయం వెలుతురనీ
వాడింకా నమ్మని బండరాయి
అయితేనేం? అమ్మకు కోపమొచ్చి
చెంప ఛెల్లుమనిపించింది
కళ్ళు బైర్లు కమ్మి పడిపోయాడు
మొండి వెధవకి ఊపిరాడటంలేదు
మీడియా మిత్రులూ... దయుంచి
కాస్త పక్కకు తప్పుకోండి చూద్దాం
సమయ సందర్భాలూ కాలిచెప్పుల్లా
తన వెంటే వుంటాయన్నవాడు
వాట్ని మెళ్ళో వేసి ఊరేగించండి
నిన్నటిదాకా అమ్ములపొదిలో
స్టార్ బ్యాట్స్‌మెన్ ఉన్నాడన్నవాడు
ఆఖరి దివ్యాస్త్రమూ ఫెయిలయ్యాక

సామిడి జగన్‌రెడ్డి

# ముర్ఝే చోడ్ దేవ్

అప్పుడు కలిశావు
ఆర్ట్స్ కాలేజీ మెట్ల మీద మెరిశావు
కలసిన మన కనులకు
కాలం రెప్పపాటయి కుప్ప కూలింది
నీ నడుములోని నిశీధి శీతవాయువై నన్ను నిలేసింది
నా మధుశాలకు నవ వధువువై వచ్చేశావు
నా ఆదర్శాలన్నీ ప్రదర్శనలుగా తేలాయి
నా ఆశయాలన్నీ శవాలై బొందల పాలయ్యాయి
నా కావ్యం కాకుల పాలైంది

కార్చిచ్చులో
కాలి కట్టె అయింది కాయం
నేను నీ చేతులలో మెహందీనయ్యాను
నీవు మెహబూబావై నా చెంత చేరావు
నా గరీబీని ప్రేమించావు,
నా గలీజు ముఖాన్ని అద్దమే అన్నావు
నీ సమస్త లోకాన్ని
సమ్మతం కాదనుకుని కొట్టేశావు
తాటి చెట్లలో ఖయూమునయితే
సాఖీవై సాంత్వన చేకూర్చావు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mulakhat**

* * *